Eenadu Dt 11/04/14




కొరియాలో మెట్రో రైల్ రోల్‌ఔట్ వేడుకలో పాల్గొన్న వి.బి.గాడ్గిల్ తదితరులు

# కొరియా నుంచి కదిలిన మెట్రో

## గడువుకు ముందే రానున్న బోగీలు

**ఈనాడు, హైదరాబాద్:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తొలి మెట్రోరైలు వచ్చే నెలలో నగరానికి రానుంది. కొరియాలోని హ్యుందాయ్-రోటెమ్-బాంగ్వోన్ ఫ్యాక్టరీ నుంచి హైదరాబాద్‌కు రైలు బయలుదేరింది. ఈ మేరకు ఇటీవల కొరియాలో రోల్‌ఔట్ వేడుకను నిర్వహించారు. హ్యుందాయ్ రోటెమ్ ప్రతినిధులతో పాటు మిత్సుబిషి ఎలక్ట్రిక్ కార్పొరేషన్ -జపాన్, నోర్ బ్రైమ్స్-జర్మనీ, హాంకుక్ ఫ్రిబ్-కొరియా ప్రతినిధులు, ఎల్ అండ్ టీ మెట్రోరైలు ఎండీ వి.బి.గాడ్గిల్ ఫ్యాక్టరీలోని టెస్ట్ ట్రాక్‌లో ప్రయాణించి సంతృప్తి వ్యక్తం చేశారు. మే మూడోవారం నగరానికి చేరుకోనున్న మూడు కార్లు(బోగీలు)న్న తొలి రైలుతో జూన్‌లో ఇక్కడి డిపోలో ట్రయల్ రన్ ప్రారంభించనున్నారు. అనంతరం నాగోల్-మెట్టుగూడ మార్గంలో ప్రవేశపెడతారు. నిర్దేశించిన సమయానికంటే ముందుగానే ఈ ప్రాజెక్టును పూర్తి చేయగలమని ఎల్ అండ్ టీ మెట్రో రైలు ఎండీ వి.బి.గాడ్గిల్ ధీమా వ్యక్తం చేశారు.